అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
సోమవారం 17 జూలై 2023 పేజీలు : 04

# చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయండి.. అభివృద్ధికి బాటలు వేయండి

- ఎదురూరు భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ప్రజలను కోరిన పెరుమాళ్ళ



పెరుమాళ్ళకు స్వాగతం పలుకుతున్న ఎదురూరు ప్రజలు



మహిళలకు ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తున్న పెరుమాళ్ళ

**పామిడి, జూలై 16 ప్రభాతవార్త**

నియంతలా వ్యవహరిస్తున్న జగన్మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రం అందకారంగా మారిందని ఫలితంగా అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా తయారైందని అందువల్ల రాబోవు ఎన్నికల్లో టిడిపిని గెలిపించి చంద్రబాబునాయుడును మరోసారి ముఖ్యమంత్రిగా చేసి అభివృద్ధికి బాటలు వేయాలని గుంతకల్లు టిడిపి సీనియర్ నాయకులు, పిజేఆర్ ట్రస్టు వ్యవస్థాపకులు పెరుమాళ్ళ జీవానందరెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. రాబోవు ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ గెలుపే లక్ష్యంగా అడుగులు వేస్తున్న చంద్రబాబునాయుడు లక్ష్యానికి అనుగుణంగా కార్యక్రమాలను నిర్వహిస్తున్న పెరుమాళ్ళ జీవానందరెడ్డి ఆదివారం రాత్రి మండల పరిదిలోని ఎదురూరు గ్రామంలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించి జగన్మోహన్‌రెడ్డి వ్యవహరిస్తున్న నిర్లక్ష్యవిధానాలను ప్రజలకు వివరిస్తూ టిడిపిని గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పథకాల పేరుతో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను అస్థవ్యస్థంగా మార్చివేశారని విమర్శించారు. ప్రజాసంక్షేమానికి గాలికొదిలిన జగన్మోహన్‌రెడ్డి అన్నివర్గాల ప్రజలకు తీరని అన్యాయం చేస్తున్నారని ఈక్రమంలో ఆయన ఆర్భాటాలతో రూ.లక్షల ప్రజాధనాన్ని ఆయన ప్రచారకార్యక్రమాలకు వినియోగిస్తూ బటన్లు నొక్కుతున్నారే కానీ పథకాలకు సంబందించి కొందరికే బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ అవుతుండగా అనేకమంది ప్రజలు లబోదిబో అంటూ గగ్గోలు పెడుతున్న పరిస్థితులు దాపురిస్తుండటం సిగ్గుచేటని ఆరోపించారు. భవిష్యత్తు టిడిపిదే అని ప్రజలు చంద్రబాబునాయుడు పక్షాన ఉన్నారని ఆయన తిరిగి ముఖ్యమంత్రి కావటం తథ్యం అన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి శ్రేణులు, పిజేఆర్ ట్రస్టు సభ్యులు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# న్యాయవాదులకు అండ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి

- వైఎస్ఆర్ లా నేస్తం యువ న్యాయవాదులకు చేయూత - న్యాయవాదుల కృతజ్ఞతాభినందన సభలో ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్‌నారాయణ, ఎంపి గోరంట్ల మాధవ్, ఎమ్మెల్సీ మంగమ్మ, జడ్పి చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ



ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న యువ న్యాయవాదులు, మాట్లాడుతున్న ఎమ్మెల్యే, ఎంపి గోరంట్ల మాధవ్, ఎమ్మెల్సీ మంగమ్మ

**పెనుకొండ, జులై 16 ప్రభాతవార్త**

న్యాయవాదులకు అండగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎల్లప్పుడూ ఉన్నారని ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్‌నారాయణ పేర్కొన్నారు. వైఎస్ఆర్ లా నేస్తం పథకం ద్వారా యువ న్యాయవాదులకు నిధులు విడుదలపై కృతజ్ఞతాభినందన సభ పెనుకొండ బార్ అసోషియేషన్ అధ్యక్షులు నాగరాజు అధ్యక్షతన పట్టణంలోని నామా కళ్యాణ మండపంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యేతోపాటు హిందూపురం ఎంపి గోరంట్ల మాధవ్, ఎమ్మెల్సీ సానేపల్లి మంగమ్మ, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ.. వైఎస్ఆర్ లా నేస్తం లబ్దిదారులు యువ న్యాయవాదులు ఎదుగుదల రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎల్లప్పుడూ చేయూతనందిస్తారన్నారు. రాష్ట్రంలో ఈ కార్యక్రమం ఎక్కడ చేపట్టలేదన్నారు. వైఎస్ఆర్ లా నేస్తం యువ న్యాయవాదులకు ఉపయోగపడిందన్నారు. యువ న్యాయవాదికి నెలకు రూ.5వేల చొప్పున మూడేళ్లపాటు రూ.41 కోట్ల 52 లక్షలు మంజూరైయ్యాయన్నారు. న్యాయవాదుల సంక్షేమ నిధికి రూ.100 కోట్లుకేటాయించి న్యావాదులకు ముఖ్యమంత్రి చేయూతను అందిస్తున్నారని పేర్కొన్నారు. అనారోగ్యంతో ఆకస్మికంగా న్యావాదులు మరణిస్తే బార్ అసోషియేషన్ నుంచి 4 లక్షలు, ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్‌కింద మరో రూ.4 లక్షలు మంజూరు చేస్తుందన్నారు. సంక్షేమ కార్యక్రమాలు ప్రభుత్వం న్యాయవాదులకు అందిస్తోందని కోవిడ్ సమయంలో ప్రాక్టీస్ లేనప్పుడు ముఖ్య మంత్రి అందించిన చేయూత మరువలేనిదన్నారు. అనంతరం ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బార్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ మెంబర్ రొళ్ల మాధవి, ఓబుళపతి, జడ్పిటిసి శ్రీరాములు, నగర పంచాయితీ చైర్మన్ ఉమర్ ఫరూఖ్, వైస్ చైర్మన్ సునీల్‌కుమార్, మండల పరాశ్ట్ర కన్వీనర్ నాగలూరుబాబు, వైఎస ఆర్‌సిపి నాయకులు గొడ్డుమర్రి ఆది యాదవ్, రామ్మోహన్‌రెడ్డి, రఘునాథరెడ్డి, నారాయణరెడ్డి, చంద్రశేఖర్, న్యాయవాదులు, శివమ్మ, శ్రీనివాసులు, జావిద్, బాలాజీ, విక్రాంతినాయక్, మోహన్‌నాయక్, హరి, చంద్రశేఖర్, ప్రజా ప్రతినిదులు, న్యాయవాదులు తదతరులు పాల్గొన్నారు.

# హెచ్ఎల్‌సీకు నీటి విడుదల ఇప్పట్లో లేనట్లే..!

- డ్యాంలో 30 టీఎంసీలు దాటితేనే కాలువకు నీరు - గత ఏడాది జూలై 12నే కాలువకు నీటి విడుదల
- తుంగభద్ర డ్యాంలో ప్రస్తుతం 9.508 టీఎంసీల నీరు - వర్షాభావంతో హెచ్ఎల్సీ నీటికి పెరుగుతున్న డిమాండ్




**ఉరవకొండ, జూలై 16 ప్రభాతవార్త**

తుంగభద్ర జలాశయం నుంచి హెచ్ఎల్సీ (హై లెవెల్ కెనాల్)కు నీటి విడుదల ఇప్పట్లో లేనట్లేనని తెలుస్తోంది. గత ఏడాది జూలై 12న డ్యాం నుండి కాలువకు నీటిని విడుదల చేయగా ప్రస్తుతం డ్యాంలో నీటిలో నీటి లభ్యత అంత ఆశాజనకంగా లేకపోవడంతో నీటి విడుదలపై స్పష్టత కరువవుతుండగా రైతుల్లో ఆందోళన మొదలైంది. డ్యాంలో కనీసం 30 టీఎంసీలపైనే నీరు నిలువ ఉంటేతప్ప కాలువకు నీటిని విడుదలకు మార్గం సుగుమం కాదని తెలుస్తోంది. వారం పది రోజుల క్రితం వరకు కర్నాటకలోని తుంగభద్ర జలాశయం ఎగువ ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు కురవడంతో ఈనెల 8వ తేదీ నాటికి కేవలం 3.081 టీఎంసీలున్న డ్యాంలో నీటి మట్టం ప్రస్తుతం 9.508 టీఎంసీలకు చేరుకుంది. అయితే రెండు రోజుల నుండి మళ్లీ డ్యాంకు ఇన్‌ఫ్లో తగ్గుతుండటం ఆందోళన కలిగించే విషయం.

ఖరీఫ్ పంట కాలం ప్రారంభమై దాదాపు రెండు నెలలు గడుస్తున్నా చిరుజల్లులు మినహా పదునైన వర్షాల జాడే లేకపోవడంతో ఈసారి హెచ్ఎల్సీ నీటికి డిమాండ్ పెరుగనుంది. అనంతపురం జిల్లా ప్రధానంగా సాగు, తాగునీటి అవసరాలకై తుంగభద్ర జలాశయం నీటినిపైనే ఆధారపడి ఉండగా ఇప్పటికే పీఏబీఆర్, ఎంపీఆర్ డ్యాముల్లో నీటి మట్టం తగ్గిపోగా వివిధ తాగునీటి సరఫరా పథకాల నిర్వహణకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. హెచ్ఎల్సీకు తుంగభద్ర జలాశయం నుండి నీటిని విడుదల చేస్తే మొత్తం నీటిని ముందుగా పీఏబీఆర్‌కు మళ్లించి తాగునీటి అవసరాల కోసం డ్యాంలో దాదాపు 4 టీఎంసీల మేర నిలువ చేసుకున్న తరువాతనే ఆయకట్టుకు నీటిని విడుదల చేయడంపై నిర్ణయం తీసుకోవడం ఆనవాయితీగా వస్తోంది. అయితే గత ఏడాది కంటే ఈ ఏడాది హెచ్ఎల్సీకు నీటి విడుదల మరింత ఆలస్యం కానుండటంతో ఆందోళన పడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. వారం పదిరోజుల క్రితం వరకు కర్నాటకలోని తుంగభద్ర జలాశయం డెడ్ స్టోరేజీకు చేరుకోగా జలాశయం ఎగువ ప్రాంతాలైన శివమొగ్గ, ఆగుంబె, తీర్థహళ్లి, హోరాళ్లు, కడూరు, హొసనగర, సాగర ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు పడగా శివమొగ్గ జిల్లా గాజనూరులోని తుంగా జలాశయం పూర్తిగా నిండటంతో గేట్లు ఎత్తి నదికి నీటిని విడుదల చేయగా ఆ నీరు హొస్పెట్‌లోని తుంగభద్ర జలాశయానికి చేరుతోంది. తుంగభద్ర జలాశయం పూర్తి నీటి సామర్థ్యం 105.788 టీఎంసీలు (1633 అడుగులు)కాగా 16వ తేదీ నాటికి డ్యాంలో 9.508 టీఎంసీల నీరు మాత్రమే నిలువ ఉంది. ఎగువ నుంచి సరాసరిన 5,450 క్యూసెక్కుల నీటి ఇన్‌ఫ్లో కొనసాగుతోంది. నాలుగైదు రోజుల క్రితంతో పోల్చితే రోజు రోజుకు ఇన్‌ఫ్లో తగ్గుతోందని తెలుస్తోంది. గత ఏడాది ఈ సమయానికి డ్యాంలో 94.514 టీఎంసీల నీరు నిల్వ ఉండేదని గణాంకాలు చెబుతున్నాయి. డ్యాంలో కనీసం 30 టీఎంసీలకుపైగా నీరు ఉంటే ఇరిగేషన్ బోర్డు సమావేశం నిర్వహించి హెచ్ఎల్సీకు నీటి విడుదలపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉంటుందని ప్రస్తుత పరిస్థితుల్లో హెచ్ఎల్సీకు నీటి విడుదలపై ఇప్పట్లో ఏమీ చెప్పలేమని సంబంధితశాఖ అధికారులు చెబుతున్నారు.



హెచ్ఎల్సీ ప్రధాన కాలువ (ఫైల్‌ఫోటో)

# స్వార్థ ప్రయోజనాల కోసమే జిల్లేడుబండ నిర్మాణం

- జిల్లేడుబండ ప్రాజెక్ట్‌తో రైతులకు గుదిబండ - రైతులకు అండగా ఉంటాం, కేంద్రం దృష్టికి తీసుకెళతాం - ధర్మవరం మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ



జిల్లేడుబండ ప్రాజెక్ట్‌ను సందర్శించిన మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల



పొడరాళ్లపల్లి గ్రామస్తులతో మాట్లాడుతున్న గోనుగుంట్ల

**ముదిగుబ్బ, జూలై 16 ప్రభాతవార్త**

రాజకీయ స్వార్థప్రయోజనాల కోసమే జిల్లేడుబండ రిజర్వాయర్ నిర్మిస్తున్నారని ధర్మవరం మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ పేర్కొన్నారు.

ఆదివారం ముదిగుబ్బ మండలం బుక్కపట్నం సరిహద్దు మండలం సరిహద్దులో నిర్మిస్తున్న జిల్లేడుబండ రిజర్వాయర్‌ను ఆయన సందర్శించారు. ఈ సందర్బంగా వివిధ గ్రామాల రైతులతో ఆయన మాట్లాడుతూ కేవలం 300 కోట్ల రూపాయలతో నిర్మించాల్సిన రిజర్వాయర్ స్వార్థప్రయోజనాల కోసం ప్రజల సొమ్మును దోచుకునేందుకే డిఎస్ఆర్ కంపెనీ 685 కోట్లకు పెంచి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారన్నారు. ఈ రిజర్వాయర్ గతంలో 0.41 టిఎంసిలతో ఆ చుట్టుపక్కల గ్రామాలకు నీటి అవసరం కోసం చెరువు కట్టగా నిర్మించారన్నారు. కేవలం వర్షం ఆధారంగానే ఈ రిజర్వాయర్‌కు నీరు వస్తుందని అటువంటి రిజర్వాయర్‌ను 2.41 టిఎంసిలకు పెంచి నిర్మాణం చేపడుతున్నారన్నారు. అంతేకాకుండా ఈ రిజర్వాయర్‌కు అతి సమీపంలో 6 కిలోమీటర్ల దూరంలోనే మారాల రిజర్వాయర్ వుందని ఆ రిజర్వాయర్‌కే నీళ్లు దిక్కులేవని అటువంటిది ఈ రిజర్వాయర్‌కు నీరు ఎలా అందిస్తారన్నారు. ఈ రిజర్వాయర్ నిర్మాణంతో పొడరాళ్లపల్లి గ్రామానికి చెందిన 1266 ఎకరాల వుండగా దాదాపు 766 ఎకరాలు కేవలం ఆ గ్రామస్తులే భూములు కోల్పోవాల్సి వస్తోందన్నారు. అంతేకాకుండా బుక్కపట్నం మండలం సరిహద్దులోని గోపాలపురం, చలపతిరాయునికొత్తచెరువు గ్రామాలకు చెందిన రైతుల భూములు కూడా కోల్పోవాల్సి వస్తోందన్నారు. 2021లో పనులు ప్రారంభించినా ఇంత వరకు రైతులకు నష్టపరిహారం ఎంతని ప్రకటించకపోవడం దుర్మార్గమన్నారు. ఏటా రెండు పంటలు పండించుకునే భూములు కోల్పోతుండడంతో రైతులు దిక్కుతోచని పరిస్థితిలో వున్నారన్నారు. కేవలం ఈ రిజరా వ్యర్ ద్వారా పులివెందులకు నీరు తీసుకెళ్లేందుకేనన్నారు. రైతు ప్రభుత్వం అని చెప్పుకునే ముఖ్యమంత్రి ఇంత మంది రైతులకు భూములు లేకుండా చేస్తూ తన సొంత గ్రామానికి వెసులుబాటు చేసుకుండడం స్వార్థప్రయోజనమేనన్నారు. ఈ రిజర్వాయర్ కింద భూములు కోల్పోతున్న రైతులకు ఎకరాకు ప్రభుత్వం కేవలం 3 నుండి 4 లక్షల నష్టపరిహారం మాత్రమే వస్తుందని కిందిస్థాయి అధికారులు చెప్పడంతో రైతులకు ఆందోళనకు గురవుతున్నారన్నారు. ప్రస్తుతం మన జిల్లాలో చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ద్వారా జిల్లాకు నీరు అందించేందుకు వెసులుబాటు వున్నప్పటికి ఈ ప్రాజెక్ట్‌కే నీరు సరిగా రాకపోవడం అలాంటిది మరో రిజర్వాయర్ నిర్మించడం ఆ రిజర్వాయర్‌కు నీరు ఎక్కడి నుండి తెస్తారని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రస్తుతం మారుమూల గ్రామాల్లో సైతం ఎకరా 15 నుండి 20 లక్షల రూపాయల ధర పలుకుతోందని అప్పటికి కూడా భూములు దొరకడంలేదని అటువంటిది మండల కేంద్రానికి 4 కిలోమీటర్ల దూరంలో వున్న భూములకు ఎంత పరిహారం ఇవ్వాలో ప్రభుత్వమే నిర్ణయించుకోవాలన్నారు. రైతులకు తక్కువ పరిహారం అందించి చేతులు దులుపుకోవాలని ప్రభుత్వం చూస్తోందన్నారు. ప్రస్తుత రెవెన్యూ వాల్యూషన్ ప్రకారం రైతులకు పరిహారం అందించాలని ప్రభుతా వ్నిన్ని డిమాండ్ చేశారు. ఈ అవినీతి అక్రమాలను కేంద్ర జలవనరులశాఖామంత్రి దృష్టికి తీసుకెళతానన్నారు. లేకుంటే రైతుల పక్షాన కోర్టుకు వెళతామని ఆయన రైతులకు హామి ఇచ్చారు.

# వైకాపా నిరంకుశ పాలనలో అన్ని వర్గాలకు ఇక్కట్లు

- నియోజకవర్గంలో 50 రోజులపాటు మహాశక్తి చైతన్య రథయాత్ర - టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట

**కదిరి, జులై 16 ప్రభాతవార్త**

వైకాపా నిరంకుశ పాలనలో అన్ని వర్గాలకు ఇక్కట్లు తప్పడం లేదని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆరోపించారు. ఆదివారం పట్టణంలోని శ్రీమత్‌ఖాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయ సన్నిధంలో మహాశక్తి చైతన్య రథానికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ మహానాడులో అధినేత చంద్రబాబు నాయుడు భవిష్యత్తులో టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఏం చేస్తే బాగుంటుందన్న ఆలోచనతో భవిష్యత్తుకు గ్యారెంటీ అనే పేరు మీద ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి వారిని చైతన్య పరచాలని ఉద్దేశ్యంతో మహాశక్తి చైతన్య రథయాత్ర ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. అధికారం లోకి వస్తే చంద్రబాబునాయుడు ప్రజలకు ఏం చేస్తాడో తెలిపే విధంగా ప్రకటించిన మినీ ఎన్నికల మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. మహాశక్తి చైతన్య రథ ప్రచార కార్యక్రమం స్థానికంగా తెలుగు మహిళల వారి నాయకత్వంలో ప్రజల్లోకి వెళ్లే విధంగా చైతన్య రథ కార్యక్రమాన్ని రూపొందించిన పరిస్థితి ఉందన్నారు. గాండ్ల పెంట మండలంలోని వెలుగింటి వారి పల్లి నుంచి ప్రారంభం అవుతుందని నియోజకవర్గంలో ఈ కార్యక్రమం ఉంటుందన్నారు. గత సార్వత్రిక ఎన్నికల్లో గంపెడు హామీలు ఇచ్చి అధికారం చేపట్టిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారని దుయ్యబట్టారు. అమ్మఒడి ఎంత మం ది పిల్లలు ఉంటే అంతమంది పిల్లలకు ఇస్తామని ప్రగల్బాలు పలికిన పెద్ద మనిషి ఒక్కరికే అందజేస్తున్నారని ఆరోపించారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పిల్లలందరికీ తల్లికి వందనం కార్యక్రమం ద్వారా అందజే స్తామన్నారు. రాష్ట్రంలో వైకాపా ఒంటెద్దుపోకడాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని విమర్శించారు. 45 సంవత్స రాలకే పెన్షన్ అందజేస్తా మని ఊరూపా ప్రచారం చేసిన వైకాపా ఎందుకు ఆ హామీని విస్మరించారో తెలపాల్సిన బాధ్యత వైకాపా ప్రభుత్వంపై ఉందన్నా రు. గ్యాస్ ధరలు ఇష్టాను సారంగా పెంచేశారని, టీడీపీ అధికారం చేప ట్టిన తర్వాత ఉచితంగా అంద జేస్తామని తెలిపారు. జన వరి 1వ తేదినే జాబ్ క్యాలె ండర్ ప్రకటిసామని బడాయి మాటలు చెప్పిన జగన్ ఎందుకు ఉద్యోగ నోటిఫికేషన్లు ప్రకటించ లేదో తెలపాలన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత యువగళం పేరు మీద నిరుద్యోగులకు భృతి అందజేస్తామన్నారు. రైతాంగాన్ని పూర్తిగా విస్మరించిన ఘనత వైకాపా సర్కారుకే దక్కుతుందన్నారు. ఆదుకోవాల్సిన ప్రభుత్వం ఏ మాత్రం పట్టించు కోకపోవడంతో రైతులు తీవ్ర ఆవేదనకు గురవుతున్న పరిస్థితులు రాష్ట్రంలో దాపురించాయని వాపోయారు. ఆర్థిక అసమర్థలు రూపు మాపే విధంగా పేదలను ధనికులుగా చూడాలన్న ఆలోచనతో చంద్రబాబు ఉన్నారన్నారు. మహాశక్తి చైతన్య రథయాత్ర మహత్తర కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయాలని స్వామివారి ఆశీస్సులు వారిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాళ్లు పర్వీన్‌భాను, ఉమాదేవి, టిడిపి పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.



చైతన్య రథ పూజా కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కందికుంట

# దోమలు ఎక్కువగా ఉన్నాయంటే
# నేనేమైనా బ్యాట్‌తో ఊపాలా అని ఎమ్మెల్యే అంటున్నారు

- మాజీ మంత్రి పరిటాల సునీత ఆగ్రహం



ప్రజలతో మాట్లాడుతున్న మాజీ మంత్రి పరిటాల సునీత

**అనంతపురం, జులై 16 ప్రభాతవార్త బ్యూరో**

గ్రామంలో దోమలు ఎక్కువగా ఉన్నాయి. భరించలేకపోతున్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక ం చేస్తే నేనేమైనా బ్యాట్‌తో ఊపాలా.. ఇది రాప్తాడు ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి ఇచ్చే సమాధానం. ఇలాంటి ఎన్నో నిర్లక్ష్యపు సమాధానాలు, అవమానాలు, కనీస గౌరవం లేకపోవడంతోనే వైసీపీ నుంచి టిడిపిలో చేరుతున్నామని రాప్తాడు మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన పలువురు వైసీపీ నాయకులు తెలిపారు. మాజీ మంత్రి పరిటాల సునీత సమక్షంలో ఆదివారం గ్రామానికి చెందిన 15 కుటుంబాల వారు తెలుగుదేశం పార్టీలో చేశారు. పార్టీ కండువాలు కప్పి సునితమ్మ వారిని సాదరంగా ఆహ్వానించారు. పార్టీకి చేరిన వారిలో వార్డు మెంబరు బోయ పోతున్న, చిన్నపరెడ్డి, బి.ప్రసాద్ దంపతులు, బోయ ఆంజినేయులు, వై.కృష్ణయ్య, ఆటో మురళీ, తలారి రామాంజినేయులు, బి.మల్లేషు, నారాయణమ్మ, అనంతమ్మ, ఎం.నరేష్, బాలకృష్ణ, పుల్లారెడ్డి ఉన్నారు. ఈ సందర్భంగా ఇటీవల కాలంలో అధికార పార్టీ నాయకులు అలాగే ప్రభుత్వం నుంచి వారు ఎదుర్కొన్న ఇబ్బందులను వివరించారు. గ్రామాల్లో సమస్యలు ఏమున్నా పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల ఇన్సూరెన్స్ విడుదల చేస్తే మా పక్క పొలం వారికి ఇన్సూరెన్స్ వస్తుంది మాకు మాత్రం రాదన్నారు. వర్షాధారంగా ఇన్సూరెన్స్ ఇస్తున్న నేపథ్యంలో పక్క పొలం వారికి ఇన్సురెన్స్ ఇచ్చి ఇంకో పొలానికి ఇవ్వకుండా ఎలా పోతారని ప్రశ్నించారు. అంటే వర్షం ఒక పొలంలో పడి ఇంకో పొలంలో పడకుండా ఉంటుందా అని నిలదీశారు.

**ఎమ్మెల్యే సోదరులు కొండలకే గుండు కొడుతున్నారు.. :**

రాప్తాడు ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి సోదరులకు ప్రజలకు అభివృద్ధి చేయడం కంటే గ్రామాల్లో ఎక్కడెర్రమట్టి ఉంటుంది. ఎక్కడ కొండలు ఉంటాయన్నది ముఖ్యమని ఈ సందర్భంగా మాజీ మంత్రి పరిటాల సునీత ఆరోపించారు. వారిదృష్టంతా సహజ వనరులను దోచుకోవడం, అడ్డొచ్చిన వారిని వేధించడం, దౌర్జన్యాలు చేయడమేనని విమర్శించారు. కొండలకే గుండు కొడుతున్న నాయకులు ఎమ్మెల్యే సోదరులని అన్నారు. కొత్తగా పార్టీలోకి వచ్చిన వారికి సముచిత స్థానం ఉంటుందని, వారు పార్టీ విజయం కోసం కృషి చేయాలని సునీత సూచించారు.



మాట్లాడుతున్న మాజీ మంత్రి పరిటాల సునీత

# సన్నాహక స్నాతకోత్సవం



స్నాతకోత్సవ కార్యక్రమం ఏర్పాట్ల దృశ్యం



సమావేశంలో పోలీసులకు వివరిస్తున్న దృశ్యం

**ఎస్కేయూ,జూలై 16,ప్రభాతవార్త**

శ్రీ కృష్ణదేవరాయ యూనివర్సిటీ స్నాతకోత్సవానికి ముస్తాబయింది. ఆదివారం సన్నా హక స్నాతకోత్స వం కార్యక్రమం ఘనంగా నార్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛాన్స్ లర్ ప్రొఫెసర్ రామకృ ష్ణారెడ్డి, రిజిస్ట్రార్ అక్కయ్య,డీన్స్,ప్రొఫెసర్లు పాల్గొని నిర్వహించారు.

**400 మందితో బందోబస్తు**

స్నాతకోత్స వానికి ప్రతిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.జిల్లా నలుమూలల నుంచి 400 మంది పోలీసులు బందోబస్తు నిర్వహించను న్నారు. ఇప్పటికే 400 మంది పోలీసులు ఎస్కేయూ చేరుకున్నారు. వారికి విధుల నార్వహణ గురించి డీఎస్పీ వెంకట శివారెడ్డి,సీఐలు నరేందర్‌రెడ్డి, దేవానంద్‌లు పోలీసులకు నిర్వహించాల్సిన విధుల గురించి తెలిపారు.

# ఉపాధ్యాయుల సంక్షేమమే ధ్యేయం : ఎపిటిఎఫ్ నేతలు

అనంతపురం న్యూటౌన్, జులై 16 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ టీచర్ స్ ఫెడరేషన్ గార్లదిన్నె మండల శాఖ కార్యవర్గ సమావేశం ఉపాధ్యాయ భవన్‌లో అనంతపురంలో జిల్లా కార్యదర్శి సతీష్‌కుమార్ అధ్యక్ష తన జరిగింధ్దీ సమావేశంలో ఏపిటిఎఫ్ గార్లదిన్నె మండల శాఖ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండల గౌరవాధ యక్షులుగా కె.ఈశ్వ రయ్య, మండల అధ్యక్షులుగా జి.పోతులయ్య, మండల ప్రధాన కార్దయర్శిగా ఎస్.మహేష్‌కుమార్; మండల ఆడిటర్‌గా బి.బలరా ముదు, మండల ఉపాధ్యక్షులుగా కె.వెంకట రమణ, బి.గురు ప్రసాద్; బి.రజి యా బేగం, సి.నాగభూషణం, బండి పార్వతమ్మ, మండల కార్యదర్శిలుగా ఎస్.నారాయ ణ స్వామి, పి.లక్ష్మినరసు, బి.అనిల్‌కుమార్. ఎం.ఉమా మహేశ్వరి, బాబాఫ కృద్దీన్‌లు, జిల్లా కౌన్సిలర్లుగా కోటిగారి వన్నప్ప, టి.రంగ నాయకులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి బి.నరసిహులు హాజరై ప్ర సంగించారు. 117 జీవో రద్దు చేయకుండా అనకమైన విద్యేతర కార్యక్రమాలను ఉపాధ్యాయు లతో చేయిస్తూ ప్రభుత్వ ఉపాధ్యాఉలు చదువు సరిగా చెప్పడం లేదని ప్రజల్లో తీసుకెళ్తు న్నదని, ఓపిఎస్ అమలు చేస్తా మని చెప్పిన ప్రభుత్వం ఇప్పటి దాకా ఆ ఊసే ఎత్తడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ రమణ, సర్దార్‌వలి, గార్లదిన్నె మండల పూర్వ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు చిదం బరయ్య, హిమ గిరివ రప్రసాద్, అనిలకుమార్, సూర్యనారాయణ, బాలకదిరప్ప, హర్షద్ తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికైన నూతన కార్యవర్గం

# స్థానిక సమస్యలపై పోరుబాట పట్టండి - సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జగదీష్

అనంతపురం రూరల్,జూలై16ప్రభాతవార్త:

అనంత జిల్లాలోని నాయకులంత స్థానిక సమస్యలపై పోరుబాట పట్టాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జగదీష్ పిలుపు నిచ్చారు. ఆదివారం అనంత రూరల్ మండలం అక్కంపల్లి పంచాయితీ సదాశివకాలనీలో సిపిఐ నాయకులతో జిల్లా కార్యదర్శి జాఫర్,సహయ కార్యదర్శి మల్లికార్జున ,రాప్తాడు నియోజకవర్గ కార్యదర్శి రామకృష్ణ,రూరల్ మండల కార్యదర్శి రమేష్‌లతో కలసి సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సాసిపి అధికారంలోకి రాక ముందు జగన్‌మోహన్‌రెడ్డి, ప్రకాష్‌రెడ్డి రాప్తాడు నియోజక వర్గంలో లక్ష ఎకరాలకు పిల్ల కాలవ ద్వారా ఆయకట్టుకు నీళ్లు ఇప్పిస్తాని వారు అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు దాటీన ఇంత వరకు ఒక పిల్ల కాలవ తోవలేదన్నారు.అదే విధంగా నియోజకవర్గానికి నాలుగు రిజర్వాయర్లు తీసుకొస్తాని చెప్పి ఇంత వరకు ఒక్క రిజర్వాయర్ కూడా పనులు మొదలు పెట్టలేదన్నారు. నియోజక వర్గంలో సమస్యలు విపరీతంగా పెరిగిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడడం జరుగుతుందన్నారు. పంటలు నష్టపోయిన రైతులకు నష్ట పరి హారం అందించకుండా వారిని గా లికి వదిలేశారన్నారు.ఈ సమస్య లపై రాబోయే రోజుల్లో సిపిఐ పోరు బాట పట్టడానికి సిద్దంగా ఉందన్నారు.జిల్లా కార్యదర్శి జా ఫర్ మాట్లాడుతూ నియోజక వర్గ వ్యాప్తంగా గ్రామాల్లో ఎక్కడా అభివృద్ది జరగాలేదని కాని ఎమ్మెల్యే, కుటుంబ సభ్యులు మాత్రం అభివృద్ది చెందారన్నారు .రాప్తాడు నియోజక వర్గంలో 18000 జగనన్న ఇల్లు నిర్మించడం జరిగిందని చెబుతున్నారని కాని ఇక్కడ ఒక్క ఇల్లు కూడా పూర్తి అయిన దాకలా లేవన్నారు. ఎమ్మెల్యే అబద్దా లు చెపడడం మాని అభివృద్ది వైపు నడవాలన్నారు.ఈ కార్యక్రమంలో నాయ కులు నాగరాజు,శ్రీకాంత్, పద్మావతి, రవీంద్ర, రామకృష్ణ, నరేష్,అధిక సంఖ్యలో ప్రజా సంఘాల నాయకులు,శాఖ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జగదీష్

# గ్రామంలో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు

## సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్

అనంతపురం రూరల్, జూలై 16 ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం రుద్రంపేట పంచాయితీ మథర్‌థెరిసా కాలనీ నివాసంచే ప్రజలు తాగునీటీ సమస్యతో ఇబ్బందులు పడతు న్నామని గ్రామ సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్ తెలపడంతో ఆమె ఇటీ సమస్య గురించి అనంత అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి దృష్టికి తీసుకపోవడంతో రుద్రంపేట పంచాయితీలో ఎక్కడ నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోని మథర్‌థెరిసా కాలనీలో నూతన బోరును వేయించి కాలనీ ప్రజలకు నీటీ సమస్య పరిష్కరించాలని సర్పంచ్‌ను ఆదేశించడంతో ఆయన ఆదేశాల మేరకు ఆదివారం సర్పంచ్ మథర్‌థెరిసా కాలనీలో నూతన బోరును వేయించి కాలనీ ప్రజలకు నీటీ సమస్య లేకుండా చర్యలు తీసకోవడం జరిగిందని అదే విధంగా పంచాయితీలో ఎక్కడా తాగునీటీ తలెత్తకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారా యణ నాయక్ తెలిపారు.ఈ సం దర్బంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో తాగునీటి సమస్య ఎక్కడా రాకుండ చూడాలని ఎమ్మెల్యే ఆదేశిం చడంతో ఆయన ఆదేశాల మేరకు పంచాయితీలోని మథర్‌థెరిసా కాలనీలో నూతన బోరును వెంటనే చేయించి ప్రజలకు తాగునీటీ సమస్య లేకుండా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ పంచాయితీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



మథర్‌థెరిసా కాలనీలో నూతన బోరును వేయిస్తున్న దృశ్యం

# బదిలీ పదోన్నతిపై వెళ్తున్న ఉపాధ్యాయులకు ఘన సన్మానం

శింగనమల, జులై 16 ప్రభాతవార్త

మండల పరిధిలో పని చేస్తూ ఇటీవల బదిలీ పదోన్నతులపై వెళ్తున్న ఉపాధ్యాయులకు ఆదివారం జి ల్లా కేంద్రంలో మండల ఉపా ధ్యాయుల బృందం ఘనంగా సన్మానించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి ఎం.నరసింహరా జు, శివప్రసాద్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బదిలీ పొందిన ఉపాధ్యా యులందరూ విద్యార్థుల అభివృద్ధికి, నైపుణ్యాభివృద్ధికి విశేషంగా కృషి చేశారని తెలిపారు. మండలం నుంచి 51 మంది ఉపాధ్యాయులు బదిలీ అయ్యారని, అదే విధంగా ఇతర మండలాల నుంచి 45 మంది ఉపాధ్యా యులు శింగనమల మండలానికి బదిలీపై వచ్చినట్లు వారు తెలిపారు. వీరికి కూడా ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆనంద్, సూర్యనారాయణ, రాజేంద్ర ప్రసాద్, రాధాకృష్ణరెడ్డి శ్రీనివాసులు, శ్రీనివాస్‌మూర్తి బివినాయక్, రామమూర్తి, రామాంజినేయులు, శంకర్‌మూర్తి, జయపాల్, సోమనాథ్ తదితర ఉపాధ్యాయ బృందాలు పాల్గొన్నారు.



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

# కుళ్లాయప్పకు బంగారు నంది బహూకరణ

శింగనమల, జులై 16 ప్రభాతవార్త

శ్రీరామ చెక్కభజన సీనియర్ గురువు కుళ్లాయప్పకు తెలంగాణ రాష్ట్రం రాజధాని హైదరాబాద్‌లో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బంగారు నంది అవార్డు అంద జేసి, ఘన సన్మానం చేశారు. ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో కోదండ శ్రీరామ చెక్కభజన సీనియర్ విభాగంలో ఆంధ్రప్రదేశ్ అనంతపురం జిల్లా శింగనమల మండలం చిన్న జలాలపురం గ్రామానికి చెందినటువంటి సీనియర్ చెక్కభజన గురువు కుళ్లాయప్పను తెలంగాణ జెఎసీ కన్వీనర్ ప్రొ. కోదండరాము, వల్లూరి సంస్థల గ్రూపు అధినేత శ్రీనివాసరావు, తెలంగాణ గృహ నిర్మాణ చైర్మన్ శ్రీనివాసులు, నేషన్ సెన్సార్‌బోర్డు సభ్యులు వివిధ రంగాల కళాకారులు, రాజకీయ నాయకులు, మేధావులు, కళాపో షకులు హాజరై కుళ్లాయప్పకు శాలువాతో సత్కరించి బంగారు నందిని బహుకరించారు.



బంగారు నందిని అందిస్తున్న దృశ్యం

# నూతన ఫ్లైఓవర్ బ్రిడ్జికి మహాత్మ జ్యోతిరావు పూలే పేరు పెట్టాలి

## - రిజర్వేషన్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ఆర్ఇఎఫ్ డిమాండ్

అనంతపురం న్యూటౌన్, జులై 16 ప్రభాతవార్త

అనంతపురం నగరంలో రిజర్వేషన్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ హెచ్.రామచంద్ర విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. అనంతపురం నగరంలో కొత్తగా నిర్మించబడిన ఫ్లైఓవర్ బ్రిడ్జికి మహాత్మజ్యోతి రావు పూలే పేరు పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ సందర్బంగా రిజర్వేషన్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ కేంద్ర కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. అనంతపూర్ జిల్లాలో బడుగు బలహీన వర్గాలు అత్యధికంగా ఉన్నటువంటి అనంతపురం జిల్లాలో ఈ వర్గాల ఆరాధ్య దైవమైన ఆత్మ జ్యోతిరావు పూలే పేరు పెట్టాలని ప్రధానంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఈఎఫ్ రాష్ట్ర సలహాదారుడు చౌడికీ కృష్ణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మనోజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రిజర్వేషన్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ఆర్ఇఎఫ్ నేతలు

# ఉపాధ్యాయులపై పని ఒత్తిడి మరి ఉపాధ్యాయుల జీతాలు

## - నవ్యాంధ్ర టీచర్స్ అసోషియేషన్ నేతలు

అనంతపురం న్యూటౌన్, జులై 16 ప్రభాతవార్త

ఉపాధ్యాయులపై అనేక విధాలుగా అనేక కార్యక్రమాల ద్వారా పని ఒత్తిడి పెంచుతున్నారని, అయితే అధికారులు ఉపాధ్యాయులు జీతాలు గురించి పట్టించుకోవడం లేదని ఎన్‌టిఏ రాష్ట్ర అధ్యక్షులు కరణం హరికృష్ణ, జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు పివి.శ్రీనివాసులు, గుత్తి ప్రేమనాథరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సకాలంలో ట్రెజరీలకు క్యాడర్ స్ట్రెంత్ వివరాలు పంపకపోవడం, ట్రెజరీ అధికారులు పోజిషన్ ఐడి ఇవ్వకపోవడం, ప్రధానోపాధ్యాయులు లేని పాఠశాలలకు డ్రాయింగ్ పవర్స్ మండల విద్యాశాఖ అధికారులకు లేదా పొరుగు పాఠశాల ప్రధానోపాధ్యాయులకు అంటూ ఆలస్యం చేయడం ఉపాధ్యాయులకు కష్టాలు మొదలయ్యాయని తెలిపారు. జీతాలు లేక వారి బాధ వర్ణింప లేనిదిగా అభివర్ణించారు. పాలవాడి దగ్గర నుంచి ఇంటి అద్దె వరకు చెల్లించలేని స్థితిలో ఉపాధ్యాయుడు ఉన్నాడని వివరించారు. ఇప్పటికైనా త్వరితగతిన ఉపాధ్యాయుల జీతాలు చెల్లింపు తగిన చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులకు విజ్ఞప్తి చేశారు.

# 18 నుంచి నాయకత్వ లక్షణాలపై హెచ్ఎంలకు శిక్షణ

అనంతపురం న్యూటౌన్, జులై 16 ప్రభాతవార్త

ఈ నెల 18 నుంచి 23 వరకు అనంతపురం జిల్లా కేంద్రంలోని పంగల్ రోడ్డు సమీపంలో ఉన్న టిటిడిసి ట్రెనింగ్ సెంటర్‌లో ఉన్నత పాఠశాలల హెచ్ఎంలకు నాయకత్వ లక్షణాలుపై శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు డీఈఓ, ఏపిసి ఎం.సాయిరామ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణకు అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లా, కర్నూలు, నంద్యాల జిల్లాల నుంచి 50 మంది చొప్పున మొత్తం 200 మంది ఉన్నత పాఠశాల హెచ్ఎంలకు స్కూల్ లీడర్‌షిఫ్ క్వాలిటీస్ మీద ఆరు రోజులపాటు రెసిడెన్షియల్ విధానములో ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎంపిక చేసిన విషయ నిపుణులచే శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ శిక్షణను విజయవంతం చేయుటకు నియమించినబడిన సభ్యులందరూ కూడా తమ తమ బాధ్యతలను సక్రమంగా నిర్వహించిరీజనల్ స్థాయి శిక్షణను దిగ్విజయం చేయాలని ఆయన ఆదేశించారు.

# గురువందన్, అభ్యాస వర్గ సమావేశం ఘనంగా జరిగింది - అపస్

అనంతపురం న్యూటౌన్, జులై 16 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం అనంతపురం, సత్యసాయి ఉమ్మడి జిల్లాల శాఖ ఆధ్వర ంలో అనంతపురం కోర్టు రోడ్డు శివ కృప కార్యాలయంలో గురువందన్, అభ్యాస వర్గ సమావేశాలు వేదవ్యాస మహర్షి, బరతమాత పూజతో ప్రారంభమై ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి జిల్లాలో ఉన్న రాష్ట్ర కార్యదర్శి వెంకటేశ్వర ప్రసాద్, రాష్ట్ర ఉపాధ్యక్షులు భాస్కరయ్య ముఖ్య అతిథులుగా హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమంలోరాష్ట్ర నాయకులు మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం వేద వ్యాస మహర్షి జయంతి సందర్భంగా ఆష్యాడ మాసంలో సంఘం గురు వందన్ కార్యక్రమం చేయడం పరిపాటి గురువు యొక్క విశిష్టత వేద వ్యాస మహర్షి యొక్క విశిష్టత గురించి వివరించడం జరిగింది. అనంతపురం జిల్లా అధ్యక్షురాలు కళ్యాణి మాట్లాడుతూ.. ప్రస్తుత విద్యా విధానంలో గురువు యొక్క స్థానం ఏ విధంగా ఉంది. విద్యార్థులను ఎలా చైతన్యం చేయాలి అని వివరించడం జరిగింది. సత్యసాయి జిల్లా అధ్యక్షురాలు అమరా చంద్రబాబు మాట్లా డుతూ.. విద్యార్థుల్లో నైతిక విలువ పెంపొందితే దిశగా పాఠశాల స్థాయిలో నుంచి నేర్పించాలని కోరడం జరిగింది. జిల్లా ప్రధాన కార్యదర్శిలు ఎర్రిస్వామి, రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ.. పాఠశాల స్థాయిలో విద్యార్థులకు కనీసం రోజుకు ఒక్కసారైనా ఐదు నిమిషాలు ప్రతి తరగతిలో దేశభక్తి, గురువుల పట్ల గౌరవం, సమాజంలో విద్యార్థుల పాత్ర కుటుంబ వ్యవస్థలో విద్యార్థుల పాత్ర, దేశం కోసం పౌరులు ఏ విధంగాపాటుపడాలి అనే విషయాలు చర్చిం చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గోపిచంద్, హర్షవర్దన్ కార్యదర్శిలు రమేష్, సురేష్, జూటూరు రమేష్, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

అనంతపురం న్యూటౌన్, జులై 16 ప్రభాతవార్త

ఎపిసిపిఎస్ఈఎ అనంతపురం జిల్లా సిపిఎస్ ఉద్యోగుల సహకారంతో ఇటీవల పిటిసి దగ్గర ఆత్మహత్య చేసుకున్న పామిడి మండల ఉపాధ్యా యులు అమరేంద్ర అమ్మకు ఎపిసిపిఎస్ఈఎ సంఘం తరుపున 75వేల రూపాయలు ఆర్థిక సహకారం అందించడంజరిగింది. ఉన్న ఒక్క కొడుకును పోగొట్టుకుని పుట్టెడు దు:ఖంతో ఉన్న ఆ ఒంటరి మాతృమూర్తికి సహాయం చేయడం జరిగింది. ఉద్యోగ వృత్తికి ఎన్నో కష్టాలు పడి సాధించుకున్న వృత్తిలో పెన్షన్ లేకపోతే.. పరిస్థితి దుర్భరం అనడానికి నిదర్శనం.. ఈ నతన పెన్షన్ విధానం.. కావున ప్రభుత్వం వెంటనే సిపిఎస్‌ను రద్దు చేసి పా త పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఎపిసిపిఎస్ఈఎ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గోపాలప్ప, గౌరవ అధ్యక్షులు ప్రభా కర్, ప్రధాన కార్యదర్శి మల్లికార్జున రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వై.రామన్న, సభ్యులు రంగేష్, చంద్రశేఖర్, మల్లి రాజేష్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# అధైర్యపడకండి అండగా ఉంటా

## - బాధిత కుటుంబాల్ని పరామర్శించిన పల్లె

ఓబుళదేవరచెరువు, జూలై 16, ప్రభాతవార్త : అధైర్యపడకండి తెలుగుదేశం పార్టీ తాను అండగా ఉంటామని పలు కారణాలతో బాధడపడుతున్న తెలుగుదేశం పార్టీ నాయకులకు పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి భరోసా ఇచ్చారు. ఆదివారం మండలంలో పల్లె విస్తృతంగా పర్యటించారు. 14వ తేదీన ఓ స్థలం విషయంలో దాడిచేయడంతో తీవ్రంగా గాయపడి కదిరి అసుపత్రిలో చికిత్స పొందుతున్న మైనార్టీసెల్ నాయకుడు మహమూద్ అలీ(షాను)ని పల్లె పరామర్శిం చారు. మెరుగైన వైద్య సేవలు అందించాలని డాక్టర్లకు సూచించారు. మహమూద్అలీపై దాడిచేసిన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. అనారోగ్యంతో బాధపడుతున్న వెంకటాపురం ఎంపిటిసి శ్రీనివాసులు స్వగ్రామానికి వెళ్లి పరామర్శించారు. త్వరగా కోలుకుని పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు. అనంతరం కొంత మేర ఆర్థిక సాయం అందించి అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. పల్లె వెంట కన్వీనర్ జయచంద్ర, తెలుగు రైతు మీడియా కోఆర్డినేటర్ జాకీర్, సర్పంచ్ శంకర్‌రెడ్డి, వార్డు సభ్యులు అంజి, పల్లపు ఆంజనేయులు, చిరంజీవి, శ్రీనివాసరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, నారపరెడ్డితో పాటు నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



గాయపడ్డ షానును పరామర్శిస్తున్న పల్లె

# ప్రతిభా పురస్కారాలకు దరఖాస్తు చేసుకోండి

## - నాయీబ్రాహ్మణ ఉద్యోగ సంఘం నేతలు

అనంతపురం సిటీ, జులై 16 ప్రభాతవార్త

జిల్లాలో 10, ఇంటర్‌లలో ప్రతిభ కనబర్చిన నాయీబ్రాహ్మణ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందించనున్నట్లు నాయీబ్రాహ్మణ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోషియేషన్ జిల్లా అధ్యక్షులు వెంకటరంగయ్య, జనరల్ సెక్రెటరీ శివశంకర్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ శ్రీనివాసులు, కార్యదర్శి నాగరాజులు పేర్కొ న్నారు. అనంతపురం జిల్లా నాయీబ్రాహ్మణ ఉద్యోగుల సంక్షేమ సంఘం కార్యవర్గ సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు వెంకటరంగయ్య అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గత ఏడాది 10వ తరగతి, ఇంటర్ పూర్తి అయిన నాయీ బ్రాహ్మణ విద్యార్థులకు సెప్టెంబర్ 10న ప్రతిభా పురస్కారాలు అందించాలని తీర్మాణించారు. ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి చదివిన విద్యార్థులు 460 మార్కులు, ప్రైవేట్ పాఠశాలల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులు 500 మార్కులు సాధించిన విద్యార్థులకు సన్మానించడం జరుగుతుందన్నారు. అలాగే ఇంటర్ ప్రభుత్వ కళాశాలల్లో చదివిన విద్యార్థులు 850, ప్రైవేట్ కళాశాలల్లో చదివిన విద్యార్థులు 900 మార్కులు సాధించిన విద్యార్థులు పురస్కారాలకు అర్హులన్నారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులు తమ వివరాలను అనంతపురం నగరంలోని జయ మనెమ్మ కళ్యాణ మండపంలో అందించాలని సూచించారు. సమావేశ ంలో విజయనగరం నాగరాజు, సుబ్రహ్మణ్యం, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# యాడికి మండలంలో పలువురిని పరామర్శించిన జె.సి అశ్మిత్‌రెడ్డి

యాడికి,జూలై 16 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ తాడిపత్రి నియోజకవర్గం ఇన్‌చార్జ్ జె.సి అశ్మిత్‌రెడ్డి ఆదివారం యాడికి మండలంలో పలువురిని పరామర్శించారు. ఇందులో భాగంగా కమలపాడుకు చెందిన టిడిపి కార్యకర్త నాగేందర్‌రెడ్డి అనారోగ్యం కారణంగా మృతి చెందడంతో భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పి ంచి కుటుంబసభ్యులను ఓదార్చారు. అనంతరం మండల కేంద్రానికి చెందిన పైపుల రవిబాబు శనివారం మృతి చెందడంతో అతని కుటుంబాన్ని జె.సి అశ్మిత్‌రెడ్డి పరామర్శించారు. అదేవిధంగా మండల కేంద్రానికి చెందిన టిడిపి నాయకులు దేరంగుల నాగశేఖర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయప డడ ంతో అతని ఇంటి వెళ్లి యోగక్షేమాలు అడిగి తెలుసుకుని పరామర్శి ంచారు. అనంతరం ఉప్పలపాడు గ్రామం సర్పంచు కుమార్తె పవనకళ్యాణి ఇటీవల ఓ ప్రమాదంలో గాయపడడంతో వారి కుటుంబాన్ని పరామర్శిం చారు. జె.సి అశ్మిత్‌రెడ్డి వెంట క్లాస్-1 కాంట్రాక్టర్ చవ్వా గోపాల్‌రెడ్డి, మం డల కన్వీనర్ గొర్తి రుద్రమనాయుడు, నీలకంఠారెడ్డి, గండికోట లక్ష్మణ్, బయపురెడ్డి, బాలు, నారాయణస్వామి, రంగా, తదితరులు వున్నారు.



సర్పంచు కుటుంబాన్ని పరామర్శిస్తున్న జె.సి అశ్మిత్‌రెడ్డి

# నిరంతర విద్యుత్ సరఫరాకు చర్యలు

## - ఏపిఎస్పీడీసీఎల్ ఏఈ మధుసూదన్

## - పలుచోట్ల 160కేవి ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు





నూతన ట్రాన్స్‌ఫార్మర్లను అమర్చుతున్న ఏపిఎస్పీడీసీఎల్ అధికారులు

పామిడి, జులై 16 ప్రభాతవార్త

పట్టణంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడకుండా భవిష్యత్తులో నిరంతర విద్యుత్ సరఫరా చేయటానికి చర్యలు చేపట్టినట్లు ఏపిఎస్పీడీసీఎల్ ఏఈ మధుసూదన్ పేర్కొన్నారు. పట్టణంలోని శ్రీ సరస్వతీ విద్యామందిరం, బొడ్రాయి ప్రాంతాల్లో ఆదివారం 160కేవి ట్రాన్ స్ఫార్మర్లను అమర్చారు. ప్రజ లు విద్యుత్ వినియోగించటం అధికం కావటం కారణంగా ట్రాన్స్‌ఫార్మర్లపై లోడ్ పడతుండటంతో ఎప్పుడుపడితే అప్పుడు విద్యుత్ సరఫరా నిలిచిపోవ టం ఫలితంగా అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీంతో ఆయాప్రాం తాల్లో ఇప్పటికే ఉన్నటువంటి 100కేవి ట్రాన్స‌పార్మర్ల స్థానంలో 160కేవి ట్రాన్ స్ఫార మర్లను అమర్చారు. విద్యుత్ సరఫపాకు అంతరాయం కలుగకుండా ఏపీఎస్పీడీసీఎల్ ఏఈ మధుసూదన్ ఆదేశాల మేరకు సిబ్బంది 160కేవీ డీపీని అమర్చగా ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

# దూదేకుల సేవా సంఘం ఆధ్వర్యంలో ఉచితవైద్యశిబిరం

తాడిపత్రిఅర్బన్, జులై 16 ప్రభాతవార్త

పట్టణంలోని దూదేకుల సేవా సంఘం కార్యాలయంలో ఆదివారం ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన వారికి వైద్యులు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఫయాజ్‌బాష ట్రస్ట్ చైర్మన్, వైసిపి రాష్ట్ర నాయకులు హీరాపురం ఫయాజ్‌బాష వైద్యశిబిరాన్ని సందర్శించి రోగులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో దూదేకుల సేవా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీ సెల్ నాయకుడిపై దాడిచేసిన వారిని కఠినంగా శిక్షించాలి

## - టిడిపి మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి ఆరీఫ్‌ఖాన్

ఓబుళదేవరచెరువు, జూలై 16, ప్రభాతవార్త : టిడిపి మైనార్టీ సెల్ మండల కన్వీనర్ మహమూద్అలీపై విచక్షణా రహితంగా దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని టిడిపి మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి మండోజి ఆరీఫ్‌ఖాన్ డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ఓ స్థలం విషయమై మండల కేంద్రానికి చెందిన ఓ వ్యక్తితో మహమూద్ అలీకి రెండు సంవత్సరాలుగా వివాదం నడుస్తోందన్నారు. కాగా ఈ నెల 14న డబ్బులు ఇవ్వాలని కోరగా చేయగా వారుమహమ్మద్ అలీపై ఆ వ్యక్తి మరికొందరు మూకుమ్మడిగా ఎముకలు విరిగేలా గాయపడేలా కొట్టడం హేయమైన చర్య అన్నారు. దాడికి పాల్పడ్డ వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని ఆయన కోరారు.

# 2వ రోజు ఆర్టిఎస్ ఇంటిగ్రేటెడ్ ట్రైనింగ్ ప్రోగ్రాం





ఇంటిగ్రేటెడ్ ట్రైనింగ్‌కు హాజరైన దృశ్యం

అనంతపురం అర్బన్, జులై 16 ప్రభాతవార్త

గుంతకల్లు నియోజకవర్గం ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్ ఆధ్యక్ష తన క్యాంపు కార్యాలయంలో 2వ రోజు ఆర్‌టిఎస్ ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రాం కార్యక్రరమం నిర్వహించారు. ఈ కార్యక్రమం రాష్ట్ర బిసి సెల్ అధికార ప్రతినిధి పవన్‌కుమార్‌గౌడ్ సమక్షంలో డాక్టర్ పిఎం లక్ష్మిప్రసాద్ డాక్టర్స్ సెల్ స్టేట్ సెక్రెటరీ అండ్ ఆర్‌టిఎస్ అనంతపురం అర్బన్ కోఆర్డినేటర్ ఆర్‌టిఎస్ ట్రెనింగ్ క్లాసెస్ ఇవ్వడం జరిగింది. ఆదివారం గుంతకల్లు పట్టణం, మండల క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, యూనిట్ ఇన్‌చార్జ్‌లు, బూత్ ఇన్‌చార్జ్‌లు ఈ ఇంటిగ్రేటెడ్ క్లాసెస్‌కి హాజరయ్యారు. ఇక్కడితో గుంతకల్లు నియోజకవర్గం మొత్తం 6 మండలాలుకి ట్రెనింగ్ క్లాసెస్ కంప్లీట్ అయ్యాయని డాక్టర్ సెల్ స్టేట్ సెక్రెటరీ పిఎం లక్ష్మిప్రసాద్ తెలిపారు.

# 8 మంది పేకాటరాయుళ్ల అరెస్ట్ - రూ.3,400 స్వాధీనం

యాడికి, జూలై 16 ప్రభాతవార్త

మండలంలోని తిప్పారెడ్డిపల్లి గ్రామ సమీపంలో పేకాట ఆడుతున్న వారిని ఆదివారం అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డి తెలిపారు. పేకాట ఆడు తున్నారన్న సమాచారం మేరకు సిబ్బందితో కలిసి దాడులు జరిపి పేకాట ఆడుతున్న 8 మందిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 3,400 రూపాయలను స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.



పేకాటరాయుళ్లను అదుపులోకి తీసుకుంటున్న దృశ్యం

# సిఎంకు కృతజ్ఞతలు తెలిపిన తాడిపత్రి వక్ఫ్‌బోర్డు కోశాధికారి

తాడిపత్రిఅర్బన్, జూలై 16 ప్రభాతవార్త

దూదేకుల, నూర్‌బాషా కులాలు ఎదుర్కొంటున్న షాదీతోఫా సమస్యను పరిష్కరిస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శనివారం జిఓ విడుదల చేయడం పట్ల తాడిపత్రి వక్ఫ్‌బోర్డు కోశాధికారి దూదేకుల బాబయ్య ఆదివారం ముఖ్యమం త్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో దూదేకుల, నూర్‌బాషా కులాలకు షాదీతోఫా కాకుండా కళ్యాణమస్తు కింద 50 వేల రూపాయలు మాత్రమే వస్తున్నట్లు సిఎంకు ఇటీవల కుల పెద్దలు వివరించారన్నారు. ఇందుకు స్పందించిన ముఖ్యమంత్రి సత్వరమే షాదీతోఫా కింద లక్ష రూపాయల ఆర్థిక సాయం అమలయ్యేలా ఉత్తర్వులు జారీ చేశారన్నారు. ఇందుకు తాడిపత్రి దూదేకుల సేవా సంఘం ఆధ్వర్యంలో వైఎస్ఆర్ సర్కిల్‌లో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వక్ ఫ్‌బోర్డు కోశాధికారి దూదేకుల బాబయ్య, అధ్యక్షులు నబిరసూల్, కార్యదర్శి హుస్సేన్‌పీరా, సభ్యులు దస్తగిరి, హుస్సేన్, నబీసాబ్, మాబు, పెద్దహాజీ, హుస్సేన్‌పీరా, అబ్దుల్‌రజాక్, తదితరులు పాల్గొన్నారు.



సిఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసిన దృశ్యం

# వివాహ నిశ్చితార్థ వేడుకలో పాల్గొన్న ఫయాజ్‌బాష

తాడిపత్రిఅర్బన్, జూలై 16 ప్రభాతవార్త

పట్టణంలోని సత్యసాయి ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం జరిగిన సమీర్ చెల్లెలి వివాహ నిశ్చితార్థ వేడుకకు ఫయాజ్‌బాష ట్రస్ట్ చైర్మన్, రాష్ట్ర వైసిపి నాయకులు హీరాపురం ఫయాజ్‌బాష ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన వారికి ప్రత్యేక శుభాకా ంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్ర మంలో పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



వేడుకకు హాజరైన ఫయాజ్‌బాష

# రోడ్డు భద్రత నియమావళి బోర్డుల ఏర్పాటు

యాడికి, జూలై 16 ప్రభాతవార్త

మండలంలోని జాతీయ రహదారి కూడళ్ల వద్ద ఆదివారం ఎస్ఐ గురుప్ర సాద్‌రెడ్డి తన సిబ్బందితో కలిసి రోడ్డు నియమ నిబంధన తెలిపే బోర్డులను ఏర్పాటు చేశారు. రోడ్డు భద్రత దృష్ట్యా జిల్లా ఎస్‌పి ఆదేశాల మేరకు యాడికి మండలంలోని రాయలచెరువు, ఆదర్శపాఠశాల, వేము లపాడు, తదితర ప్రాంతాల్లో యాడికి మండల ప్రజల సహకారంతో రహదారి భద్రత తెలిపే బోర్డులను ఏర్పాటు చేశారు. ఈ కార్య క్రమంలో పవన్‌కు మార్‌రెడ్డి, మహేష్, సూర్య నారాయణ, శివరాంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




రహదారి భద్రత తెలిపే బోర్డును ఏర్పాటు చేసిన దృశ్యం

# రాయలచెరువులో జగనన్న కాలనీ ఏర్పాటుకు తొలగిన అడ్డంకులు

యాడికి,జూలై 16 ప్రభాతవార్త

మండలంలోని రాయలచెరువు గ్రామంలోని ఆదర్శ పాఠశాల సమీపంలో జగనన్న లేఅవుట్ ఏర్పాటుకు జిల్లా అధికారుల నుండి అనుమతులు వచ్చినట్లు తహశీల్దార్ అలెగా ్జండర్ తెలిపారు. ఇందులో భాగంగా ఆదివారం మాజీ జెడ్‌పిటిసి వెంకటరామిరెడ్డి, సర్పంచు తలారి అరుణ నాగేష్ ఆధ్వర్య ంలో మండల అధికారులు కేటాయించిన స్థలంలో వున్న ముళ్లపొదలు, పిచ్చిమొక్కలను ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆదేశాల మేరకు హిటాచి యంత్రం సాయంతో తొలగిస్తున్నారు. వివిధ కారణాలతో రాయలచెరువు గ్రామంలో నిరుపేదలకు జగనన్న లేఅవుట్ ఏర్పాటు ఆలస్యమైందని అధికారుల నుండి అనుమతులు వచ్చినందు వల్ల యుద్ధప్రాతిపదికన లేఅవుట్ ఏర్పాటు చేసి, జగనన్న కాలనీ ఏర్పాటుకు తీవ్రంగా కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో డీలర్ రషీదు, హనుమంతురెడ్డి, ఉపేంద్రగౌడ్, ఉలవల మధు, నారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



జగనన్న లేఅవుట్‌లో పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

# బోరు వేయించిన ఫయాజ్‌బాష

తాడిపత్రిఅర్బన్, జూలై 16 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని బండా మసీద్ వద్ద ఆదివారం ఫయాజ్ బాష ట్రస్ట్ చైర్మన్, వైసిపి రాష్ట్ర నాయకులు హీరాపురం ఫయాజ్ బాష బోరు వేయించారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా 2, 3 వార్డుల ప్రజలు సౌకర్యార్థం ఆయన ప్రభుత్వం తరుపున బోరు వేయించారు. ముం దుగా టెంకాయ కొట్టి పనులు ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయా వార్డుల ప్రజలు ఫయాజ్‌బాషకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 3వవార్డు ఇన్‌చార్జ్ రియాజ్, షాషావలి, రాజశేఖర్‌రెడ్డి, ఇమామ్‌హుస్సేన్, షెక్షావలి, ముస్లిం మతపెద్దలు, తదితరులు పాల్గొన్నారు.



బోరువెల్ వద్ద టెంకాయ కొడుతున్న ఫయాజ్‌బాష

04ATP16_04ATP16.qxd 16-07-2023 PM 10:33 Page 1



# ఆర్డీటీ స్టాఫ్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం - మాంచో ఫెర్రర్,పిడి,ఆర్డీటీ


మాట్లాడుతున్న మాంచో ఫెర్రర్


క్రీడాకారులను పరిచయం చేస్తున్న దృశ్యం

అనంతపురం,క్లాక్‌టవర్ జూలై 16,ప్రభాతవార్త: ఆర్డీటీ స్టాఫ్ క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొనడం చూసి మేము చాలా సం తోషిస్తున్నాము, ప్రతి క్రీడాకారుడు పాల్గొనబం కీలకం. ఆది వారం అనంతపురం స్పోర్ట్స్ ఆకాడమీలో ఆర్డీటీ స్టాఫ్ క్రికెట్ టోర్నమెంట్‌ను మహి ళా సాధికారత డైరెక్టర్ మాంచో ఫెర్రర్ మరియు విశాల ఫెర్రర్‌లు ప్రారంభించారు. డైరెక్టర్లు సంజీవ సాంగ్వాన్ దశరథ్, సాగర్ మూర్తి,చంద్రశేఖర్ నాయుడు,రాజ శేఖర్‌రెడ్డి, రఫిక్,సాయికృష్ణ తదితరులు అతిధులుగా హాజరై నారు. ఈ సందర్భంగా మాంచో ఫెర్రర్ మాట్లాడుతూ మా ఉద్యో గులు పనితీరులు చూసి చాలా సంతోషిస్తున్నాను.ప్రతి ఒక్కరు టో ర్నమెం ట్‌ను ఆస్వాదించడానికి మరియు గేమ్‌లో మీ నైపుణ్యాలను చూపి ంచడానికి అనుమతిస్తుంది.మాంచో ఫెర్రర్ మరియు విశా ఫెర్రర్ క్రీడాకారుల ను పరిచయం చేసి మ్యాచ్‌లను ప్రారంభించారు.ఈ టోర్నమెంట్ నిర్వహ కులు నాగప్ప, గంగప్ప,ఆర్డీ పు ష్ప, లక్ష్మణ్, కృపా ఒడ్డి, మల్లికార్జున తది తరులు పాల్గొన్నారు.ఆర్డీటీ ఫైనాన్స్,ఏఎఫ్ ఎకాలజీ, శ్రీశైల , ట్రాన్స్ పోర్ట్ జట్లు తమ ప్రత్యర్థులపై విజయం సాధించాయి.వచ్చే ఆదివారం కూడా మ్యాచ్‌లు కొనసాగుతాయి.

# జనసేనతోనే అభివృద్ధి సాధ్యం

## - పవన్‌కళ్యాణ్ సిద్ధాంతాలకు ఆకిర్షితులవుతున్న పెద్దలు, యువకులు - టి.సి.వరుణ్


జనసేన పార్టీలోకి సాదరంగా ఆహ్వానిస్తున్న దృశ్యం


జనసేన పార్టీ నాయకులకు స్వాగతం పలుకుతున్న దృశ్యం

అనంతపురం అర్బన్, జులై 16 ప్రభాతవార్త

చిత్తశుద్ధి నిబద్ధత కలిగిన పవన్‌కళ్యాణ్ నాయకత్వంలోని జనేన పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని జనసేన జిల్లా అధ్యక్షులు, అర్బన్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ టిసి.వరుణ్ అన్నారు. ఆదివారం నగరంలోని స్థానిక 27వ డివిజన్‌కు చెందిన ములివేలి తాతయ్య ఆధ్వర్యంలో వైసీపీ, టీడీపీకి చెందిన 50 మంది పెద్దలు, యువ కులు టి.సి.వరుణ్ సమక్షంలో జనసేన పార్టీలోకి చేరారు. వారికి టి.సి.వరున్ పార్టీ కండువా వేసి సాధరంగా ఆహ్వానించారు. స్థానిక అశోక్‌నగర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి నగర అధ్యక్షులు పొదిలి బాబురావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా టిసి. వరుణ్ మాట్లాడుతూ.. అధికార వైసీపీ నాలుగేళ్ల పాలనలో ప్రజలకు చేసిం దేమీ లేదన్నారు. అనంత నగరంలో అభివృద్ధి ఏ మాత్రం కానరావడం లేదని, కేంద్రం నిధులతో జరిగిన పనులను వైసీపీ తమ గొప్పలుగా చెప్పుకోవడం సిగ్గుచేట న్నారు. అనంత నగర అభివృద్ధి పట్ల జనసేనకు ప్రత్యేక కార్యచరణ ఉందని, అందులో భాగంగా నగర ప్రజల అభిష్టాన్ని ప్రతి బింబించేలా మేనిఫెస్టో రూపొందించామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యక్రమాల ప్రధాన కార్యదర్శి భవాని రవికుమార్, జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు మురళీ, జిల్లా ఉపాధ్యక్షులు జయరాంరెడ్డి, అంకె ఈశ్వరయ్య, కార్యదర్శులు రాపా ధనుంజయ్, సంజీవరాయుడు, కిరణ్ కుమార్, జయమ్మ, అవుకు విజయ కుమార్, ముప్పూరి కృష్ణ, నగర ఉపాధ్యక్షులు సదానందం గ్రంధి దివాకర్, జక్కిరెడ్డి ఆదినారాయణ, నగర ప్రధాన కార్యదర్శులు రొళ్ల భాస్కర్, వెంకటనారాయణ, హుస్సేన్, ధరజ్ బాషా, కార్యదర్శులు రాజేష్‌ఖనా , లాల్‌స్వామి, కుమ్మర మురళీ, వడ్డే వెంక టేష్, వెంకటరమణ, ఆకుల అశోక్, ఆకుల ప్రసాద్ కార్యక్ర మాల కమిటీ సభ్యులు సంతోష్, నాయకులు చిరు, కాకర్ల శీనా, హిద్దు, నజీమ్, నౌషాద్ తదితరులు పాల్గొన్నారు.

# పేదరికాన్ని పారద్రోలటమే లయన్స్‌క్లబ్ లక్ష్యం

## - లయన్స్‌క్లబ్ జిల్లా చైర్మెన్ డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు


డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు


నూతన జిల్లా చైర్ పర్సన్ డాక్టర్ మురళీకృష్ణ.


నూతన అధ్యక్షురాలు డాక్టర్ శాంతిప్రియ


నూతన కార్యదర్శి రఘువీర్‌రావు.

పామిడి, జులై 16 ప్రభాతవార్త

రాజకీయాలకు అతీతంగా పేదరికాన్ని పారద్రోలటమే లయన్స్ క్లబ్ లక్ష్య మని జిల్లా చైర్మెన్, పామిడి వ్యవస్థాపక అద్యక్షులు, ప్రభుత్వ ఆయూష్ సీనియర్ వైద్యాదికారి డాక్టర్ నల్లపాటి తిరు పతినాయుడు పేర్కొన్నారు. లయన్స్‌క్లబ్ జిల్లా చైర్మెన్, పామిడి వ్యవస్థాక అద్యక్షులు, ప్రభుత్వ ఆయూష్ సీనియర్ వైద్యా దికారి డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు ఆద్వర్యంలో ఆదివారం పామిడి లయన్స్‌క్లబ్ నూతక కమిటీని ఎన్నుకున్నారు. అద్యక్షు రాలుగా డాక్టర్ శాంతిప్రియ, ఉపాద్యక్షులుగా జయరాం రావు, కార్యదర్శిగా రఘువీర్‌రావు, కోశాధికారిగా షేక్షావలి, జిల్లా చైర్‌పర్స న్‌గా డాక్టర్ మురళీకృష్ణ, జిల్లా మెంబర్‌షిప్ చైర్‌పర్స న్‌గా డాక్టర్ మహబూబ్ బాషా, ఆర్గనైజింగ్ సెక్రెటరీగా రోషన్‌జమీర్, డైరెక్టర్లుగా శ్రీధర్, ఖాజావలి, ముండేషేక్షావలిలను ఏకగ్రీవంగా ఎన్నిక చేసినట్లు డాక్టర్ నల్లపాటి తిరుపతి నాయుడు తెలియజే శారు. ఈసందర్భంగా డాక్టర్ నల్లపాటి తిరుపతి నాయుడు మాట్లాడుతూ ప్రజాప్రయోజనాల కోసం సేవా కార్యక్రమాలే లక్ష్యం గా లయన్స్‌క్లబ్ కృషి చేస్తోందన్నారు. లయన్స్‌క్లబ్ ద్వార ఆరోగ్యం పరంగా సేవా కార్యక్రమాలను చేపడుతూ తోటివారిని సేవా దృక్పదం వైపుగా నడిపిస్తున్నామంటూ ప్రతిఒ క్కరూ సేవా దృక్పదాన్ని అలవర్చుకుని బాగస్వాములు కావాలని కోరారు. 1917లో మెల్విన్‌జోన్స్‌తో సహా అమెరికాలో కొందరితో ప్రారంభ మైన లయన్స్‌క్లబ్‌ను 1956న భారతదేశంలో ప్రారంభమైం దన్నారు. భారత్‌లో పేదరికం అధికంగా ఉండటం కారణంగా లయన్స్‌క్లబ్ సేవలను విస్తృతం చేస్తూ పేదరికాన్ని పారద్రోలటమే లక్ష్యంగా సంస్థ ముందుకు సాగు తున్నామని వివరించారు. సేవా దృక్పదాన్ని పెంపొందించుకుంటూ ముం దుకు సాగాలని పిలుపునిచ్చారు. ఆపదలో ఉన్నవారిని ఆదుకుంటూ నిరంతర సేవా కార్యక్రమాలను కొనసాగించాలన్న ఉద్దేశ్యంతో పామిడి లయన్స్‌క్లబ్ నూతన కమిటీని ఎన్నిక చేయటం జరిగిందని ఆయన వెల్లడించారు.

# రైతులకు కావాల్సిన ఎరువులు ఆర్‌బికెలో అందుబాటులో ఉన్నాయి

## - మార్ఫెడ్ డిఎం పెన్నేశ్వరి


మార్ఫెడ్ డిఎం పెన్నేశ్వరి

అనంతపురం కలెక్టరేట్, జూలై 16 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా వ్యాప్తంగా వ్యవసాయరంగంలో రైతులకు కావాల్సిన ఎరువులు రైతు భరోసా కేంద్రాల్లో అందుబాటులో వున్నాయని మార్ఫెడ్ డిఎం పెన్నేశ్వరి పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా 452 రైతు భరోసా కేంద్రాలు వున్నాయన్నారు. అలాగే ఆయా గ్రామాలకు అనుగుణంగా వున్న రైతు భరోసా కేంద్రాల్లో నాలుగు వేల టన్నుల యూరియా, డిఏపి, తదితర ఎరు వులు అందుబాటులో వున్నాయన్నారు. రైతులకు సరసమైన ధరలతో ప్రభు త్వం ఏర్పాటు చేసిన ఈ సౌకర్యాలను రైతులు సద్వినియోగం చేసుకోవాల న్నారు. యూరియా బస్తా 266 రూపాయలు, డిఏపి 1350 రూపాయల చొప్పున రైతులకు కావాల్సిన ఎరువులు తీసుకో వచ్చన్నారు. అలాగే ఈ ఏడాది 46 47 టన్నుల కందులను 2033 మంది రైతుల నుండి కొనుగోలు చేసి సకాలంలో డబ్బులు చెల్లించామన్నారు. జిల్లాలోని శ్రీధర్‌గుట్ట, హుదేగోడ్, డిసిఎంఎస్, తాడిపత్రి ప్రాంతాల్లోని సహకార సంఘాల్లో ఎరువుల నిల్వలు వుంచామన్నారు. ప్రభుత్వం రైతుల కోసం ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు.

# హర్షవర్ధన్‌కు అభినందన లేఖ పంపిన చంద్రబాబు


అభినందన లేఖను అందజేస్తున్న దండు శ్రీనివాసులు

శింగనమల, జులై 16 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారాచంద్రబాబునాయుడు మన టీడీపీ యాప్‌లో యాక్టివ్‌గా పని చేసినందుకు మండలానకి చెందిన మంగళ హర్ష వర్ధన్‌కు అభినందన లేఖ పంపారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని దండు శ్రీనివాసులు కార్యాలయంలో ఆయన చేతులు మీదుగా మంగళ హర్ష వర్ధన్‌కు చంద్రబాబు పంపిన లేఖను అందించారు. ద్విసబ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి, ఆలం నరసనాయుడు, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు ఆధ్వర్యంలో మంగళ హర్షవర్ధన్ మన టీడీపీ యాప్‌లో సోషల్ మీడియా ద్వారా రాష్ట్రంలో జరుగుతున్న అరాచకాలను తెలుగుదేశం పార్టీ తరుపున ప్రజల పక్షాన పోరాటాలు చేసే దృశ్యాలను ఎప్పటికప్పుడు టిడిపి యాప్ ద్వారా ప్రజలకు చేరవేస్తున్నందుకు ఆయన అభినందన లేఖను పంపినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమం లోటీడీపీ నేతలు దాసరి గంగా ధర్, బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎం.ఆది నారాయణ, తెలుగు యువత పార్లమెంట్ అధికార ప్రతినిది బ్యాళ్ల సుదర్శన్, బిసి సెల్ పార్లమెంట్ అధికార ప్రతి నిది బండి పరుశురామ్, నియో జక వర్గ బిసి సెల్ అధ్యక్షులు బెస్త నారా యణస్వామి, దైవయత్నం, శివరా మకృష్ణ, తలారి తిప్పన్న, మహ్మద్‌గౌస్, దండు ప్రకాష్, జంగం శెట్టి నవీన్, ఎం.వెంకటప్ప, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు పేదలకు కొండంత భరోసా

## - సీఎం వైఎస్ జగన్‌ను ఆశీర్వదించి మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకోవాలి


గడపగడప కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డా.తిప్పేస్వామి

మడకశిర టౌన్, జులై 16 ప్రభాతవార్త

వైకాపా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పతకాలు పేదలకు కొండంత భరోసా కల్పించి వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని ఎమ్మెల్యే డా.తిప్పేస్వామి తెలిపారు. మండలం చందకర్ల గ్రామంలో ఆదివారం గడపగ డపకు మన ప్రభుత్వం కారక్రమం జరిగింది. ఎమ్మెల్యే డా.తిప్పేస్వామి ప్రజా ప్రతినిధులు నాయకులతో కలిసి ప్రతి గడపకు వెళ్లి సీఎం జగన్‌మో హన్‌రెడ్డి అందిస్తున్న పథకాలను వివరిస్తూ లబ్ది పొందిన కుటుంబ సభ్యులకు గల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చినట్లు తెలిపారు. పార్టీలకు అతీతంగా ప్రతి పథకం అర్హులైన లబ్దిదారులకు అందజేస్తున్నామన్నారు. మహిళలని మహారాణులుగా మార్చే లక్ష్యంతో సిఎం జగన్ అన్ని రంగాల్లో మహిళలకు పెద్దపీట వేస్తోందన్నారు. జగన్ పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం ముఖ్య మంత్రి అయ్యాక ద్వాక్రా సంఘాల వడ్డీ మాఫీతోపాటు రుణమాఫీ చేశారని గుర్తు చేశారు.

# పండ్ల మొక్కల పెంపకంను పరిశీలించిన ట్రైనీ కలెక్టర్లు


జిల్లా అధికారులతో మాట్లడుతున్న ట్రైనీకలెక్టర్లు,


స్టాల్స్‌ను పరిశీలిస్తున్న ట్రైనీ కలెక్టర్లు

బుక్కరాయసముద్రం జూలై 16 ప్రబాతవార్త

బుక్కరాయసముద్రం మండల పరిదిలో ఆదివారం శిద్దరాంపురం గ్రామంలో జాతీయ ఉపాదిహామి పథకం కింద చేపట్టిన పండ్ల మొక్కల పెంపకం అమలు తీరు పై అధ్యాయనం చేయుటకు 10 మంది ట్రైనీ కలెక్టర్లు వారితో పాటు జిల్లా అదికారుల బృందం పరిశీలించడ మైనది.అనంతరం హార్టికల్చర్ సిబ్బంది ఏర్పాటుచేసిన స్టాల్స్ ను పరిశీలించడం జరిగింది ఈ కార్యక్రమంలో వేణగోపాల్‌రెడ్డి,ప్రాజెక్టు డైరెక్టర్,జిల్లా నీటియాజమాన్య సంస్థ డైరెక్టర్ అనంతపురం రఘునాథ్‌రెడ్డి,డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ ఫిరోజ్‌ఖాన్,ఏపీ ఎంఐపి అనురాధ,ఏపిడి శైలజ,సూపరింటెండెంట్ సునీల్,ప్లాంటేషన్ మేనేజర్, తహశీల్దార్ రమాదేవి, ఎంపిడిఓ విజయభాస్కర్,హార్టికల్చర్ అది కారి శైలజ,ఉపాది కూలీలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తల రుణం తీర్చుకోలేనిది

## - వలిమా కార్యక్రమంలో మాజీ మంత్రి పల్లె


వలిమా కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి

నల్లమాడ జూలై 16 ప్రభాతవార్త,

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు షరీఫ్ కుమారుని వలిమా కార్యక్రమానికి ఆదివారం మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి ముఖ్యఅతి థులుగా హాజరయ్యారై నూతన దంపతులని ఆశీర్వదించారు. ఈ సందర్భం గా పల్లె రఘునాథరెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలే తన ఊపిరని కార్యకర్తల రుణం ఎన్నటికి తీర్చుకోలేదన్నారు. నా ఊపిరి ఉన్నంత వరకు కార్యకర్తకు సేవ చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమాల్లో మండల కన్వీనర్ మైలేశంకర, సలాంఖాన్, దుద్దుకుంట గెన్‌రెడ్డి, రామచంద్ర, పాపారాయుడు, ప్రకాష్, బాబావలి, తదితరులు పాల్గొన్నారు.

**మృతురాలి కుటుంబానికి మాజీ మంత్రి పల్లె పరామర్శ ;** మండల కేంద్రంలో నివాసముంటున్న గంగాధరచారి భార్య రాజేశ్వరి ఆదివారం ఉదయం అనారోగ్యంతో మృతిచెందింది. విషయ తెలుసుకున్న మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాలర్పి ంచారు. రాజేశ్వరి చిన్న వయసులోనే మృతిచెందడం ఆ కుటుంబా నికి తీరని లోటన్నారు. ఆమె మృతికి ప్రగాడ సంతాపం తెలిపారు.

# గిరిజన హక్కులకు రక్షణ కరువైంది

## - సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్


మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్

అనంతపురం, జులై 16 ప్రభాతవార్త బ్యూరో

గిరిపుత్రుల హక్కులకు రక్షన కరువైందని సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం సిపిఐ జిల్లా ప్రధాన కార్యాలయంలో ఏపి గిరిజన సమైక్య ముఖ్యుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జాఫర్ సహా గిరిజన సమైక్య రాష్ట్ర అధ్యక్షులు రామాంజినేయులు, జిల్లా సహాయ కన్వీనర్ కృష్ణనాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జాఫర్ మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం వచ్చిన 75 ఏళ్లు గడిచినా అడవి బిడ్డల ఆక్రందనలు తగ్గడం లేదని మరింత పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సమాఖ్య జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# మానసిక ఉల్లాసానికి క్రీడలు ముఖ్యం

## - జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ



క్రీడా కారులతో జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ

అనంతపురం సిటీ, జులై 16 ప్రభాతవార్త

మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహద పడుతాయని జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ పేర్కొన్నారు. నగరంలోని పిటిసి మైదానంలో వివేకానంద హైస్కూల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విద్యానికేతన్ ప్రీమియం లీగ్ క్రికెట్ పోటీలను జడ్పి చైర మన్ బోయ గిరిజమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకా రులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లోనూ రాణించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు క్రీడల్లో పాల్గొనడం వల్ల మానసికంగా, శారీరకంగా దృఢంగా తయారవుతా రన్నారు. తద్వారా మానసిక ఉల్లాసంతో పాటు ఏకాగ్రత, జ్ఞాపక శక్తి పెంపొందుతుందన్నారు. క్రీడాకారులు క్రీడా స్పూర్తితో ఆడాలని సూచిం చారు. విద్యానికేతన్ స్కూల్ క రస్పాండెంట్ ఉమాపతి విద్యా రంగానికి చేసిన సేవలు మరువలేనివన్నారు. ఆయన బాటలో తనయుడు నడుస్తూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో పలువురు నిర్వహకులు పాల్గొన్నారు.

# మినీ మేనిఫెస్టోను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లండి

## - శ్రీ సత్యసాయి జిల్లా తేదేపా అధ్యక్షులు బికె.పార్థసారధి


మాట్లాడుతున్న బికె.పార్థసారధి


శిక్షణా కార్యక్రమానికి హాజరైన తెలుగు తమ్ముళ్లు

పెనుకొండ, జులై 16 ప్రభాతవార్త

.తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన మినీ మేనిఫెస్టోను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని శ్రీ సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బికె.పార్థసారధి పేర్కొంది. ఆదివారం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్య క్రమం నిర్వహించారు. రొద్దం, సోమందేపల్లి మండలాల మండల కమిటీ, యూనిట్ ఇన్‌చార్జ్ బూత్ ఇన్‌చార్జ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బికె మాట్లాడుతూ.. వైఎస్‌ఆర్ సిపి ప్రభుత్వం చేస్తున్న మోసాలను, ప్రజలపై మోపు తున్న భారాలను ప్రజలకు వివరించాలన్నారు. మినీ మేనిఫెస్టోలో వివరించిన పథకాలను ప్రజలకు క్షుణ్ణంగా వివరించాలని ఆయన కోరారు. వచ్చే ఎన్నికలు కీలకమైనవని మేనిఫెస్టోలో పొందుపరిచిన పథకాలను ప్రజలకు వివరిస్తే మన విజయాన్ని ఎవరు ఆపలేరన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు సుబ్బరత్నమ్మ, కన్వీనర్లు సిద్ధలింగప్ప, నరహరి, రవిశంకర్, సూరి, ట్రైనర్స్ నరేష్‌యాదవ్, నవీన్‌కుమార్, హరిరెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్‌ఆర్ టిఎఫ్ జిల్లా కార్యవర్గం ఎన్నిక



ఎస్.నాగిరెడ్డి, జి.శ్రీధర్‌గౌడ్

అనంతపురం న్యూటౌన్, జులై 16 ప్రభాతవార్త

నగరంలోని ఉపాధ్యాయ భవనంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పెర్ల గోవిందరెడ్డి అధ్యక్షతన జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంకు రాష్ట్ర అధ్యక్షుడు పి.అశోక్‌కుమార్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి ఎ.రాధాకృ ష్ణరెడ్డి, జి.రమ ణ, కె.గంగాధర్‌రెడ్డి హాజర య్యారు. ఈ సమావే శంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు సికె.వెంకటనాథరెడ్డి పరిశీలకులుగా వైఎస్‌ఆర్ టిఎఫ్ అనంతపురం జిల్లా నూతన కమిటీ ఎన్నిక జరిగింది. నూతన కమిటీ గౌరవాధ్యక్షులుగా కంబగిరి రాముడు, అధ్యక్షుడిగా ఎస్.నాగిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా జి.శ్రీధర్‌గౌడ్, కార్యనిర్వహక అధ్యక్షునిగా కెవి. విశ్వనాథరెడ్డి, కోశాధికారిగా బి.నారాయణ, అసోషియేట్ ప్రెసిడెంట్‌గా పి.శివశంకరయ్య, ఇతర కార్యవర్గసభ్యులను ఏకగ్రీవంగా ఎన్ను కోవడం జరిగింది. నూతనంగా ఎన్నిక కాబడిన సభ్యులు సంఘ బలోపేతం కోసం, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలియ జేశారు. నూతనంగా ఎన్నికైన సభ్యులకు ఇతర వైఎస్‌ఆర్‌టిఎఫ్ నాయకులు అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు.

# గవర్నరయ్య మమ్మల్ని మీరైనా గట్టెక్కించండయ్యా

## - వయసు పెరుగుతోంది బతకు బారమైంది మీరైనా కనికరించండి - గవర్నర్‌కి ఎస్సీ, ఎస్టీ జెఎసి సాకే హరి వినతి

అనంతపురం న్యూటౌన్, జులై 16 ప్రభాతవార్త

కరువు జిల్లాలో మూడు పూటలా తిండి లేక బతుకుతున్నాము మమ్మల్ని మీరే గట్టెకించాలని ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసి రాష్ట్ర అధ్యక్షుడుసాకే హరి కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ జస్టిస్ ఎస్ అబ్దుల్ నజీర్ జిల్లాకు వస్తున్న సందర్భంగా ఆదివారం నగరంలోని ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసి కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి సాకే హరి మాట్లాడుతూ.. నిరుద్యోగులు సంఖ్య రోజురోజుకు పెరుగుతోందని ఉపాధి, ఉద్యోగాలు కల్పించడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమైయ్యాయన్నారు. రాష్ట్ర గవర్నర్ గారైన చొరవ చూపి ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఎస్సీ, ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులు బర్తీ చేయాలని కోరారు. సమావేశంలో జేఏసి నాయ కులు అంకె తిప్పేస్వామి, రేకుల కుంట రామాంజినేయులు, చెన్నకేశవ, రా మకృష్ణ, మల్లయ్య, బాబు, ప్రతాప్, నారాయణస్వామి, గోపాల్ పాల్గొన్నారు.

# సంక్షేమ పాలనలో ప్రతి గడపలోను సంతోషం

## - వైఎస్సార్ సీపీ నేత, సీఈసి సభ్యులు కొత్తకోట సోమశేఖర్‌రెడ్డి


ప్రజల సమస్యలను అడిగి తెలుకుంటున్న కొత్తకోట సోమశేఖర్‌రెడ్డి

నల్లమాడ, జూలై 16 ప్రభాతవార్త,

సంక్షేమ సారధి మన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాల నలో గడప గడపలోను సంతో షం తెల్లువిరుస్తోందని వైఎస్సార్ సీపీ నేత, సీఈసి సభ్యులు కొ త్తకోట సోమశేఖర్‌రెడ్డి పేర్కొన్నా రు. ఆదివారం మండలంలోని పెమనకుంటపల్లి తాండాలో కు మారుడు చక్రదర్‌రెడ్డితో కలిసి కొత్తకోట సోమశేఖర్‌రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజలు దుశ్శాల వ, పూల మాలతో ఆయనకు ఘనంగా సత్కరించి గ్రామంలో మహిళలు హార తులు ఇచ్చి ఘనస్వాగతం పలికారు. ఆయా గ్రామాల ప్రజలు, కార్యకర్తలను ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరి స్తూ వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ ప్రజల ముంగిటికే సంక్షేమ పాలన తీసుకొచ్చి ప్రజా సమస్యల పరిష్కారం కోసం జగనన్నకు చెబుదాం కార్యక్ర మాన్ని శ్రీకారం చుట్టిన ఘనత మన ముఖ్యమంత్రి జగన్‌మోహ న్‌రెడ్డికే దక్కుతుందన్నారు. క్షేత్రస్థాయిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని మరింత బలో పేతం చేసే ఉద్దేశ్యంతో తాను ఆయా గ్రామాల్లో పర్యటిస్తున్నట్లు సోమశేఖర్‌రెడ్డి తెలిపారు. ప్రజల అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని వచ్చే ఎన్నికల్లో కూడ ప్రజలు అండగా నిలవాలని ఆయన కోరారు. ఒక్కోకుటుం బానికి అమ్మవడి, రైతు బరోసా,వైఎస్సార్ ఆసరా మరెన్నో పథకాలు అందించడం మన ముఖ్య మంత్రికే సాధ్యమైందన్నారు.ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం నిరంతరం పాటుపడుతున్న వైఎస్సా ర్‌సీపీని మరోసారి ఆశీర్వదించా లని ప్రజలను కోరారు. ఆయన వెంట పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జీడిపల్లి రిజర్వాయర్‌ను సందర్శించిన ట్రైనింగ్ కలెక్టర్స్


జీడిపల్లి రిజర్వాయర్‌ను సందర్శిస్తున్న ట్రైనీ కలెక్టర్లు

బెలుగుప్ప, జులై 16 ప్రభాతవార్త

బెలుగుప్ప మండల పరిధిలోని జీడిపల్లి గ్రామంలో రిజర్వాయర్‌ను సందర్శించడానికి 10 మంది ఐఎఎస్ ట్రైనీ కలెక్టర్లు సందర్శించారు. జీడిపల్లి రిజర్వాయర్‌కు సంబంధించిన హంద్రీనీవా సుజల స్రవంతి ఎస్ఈ మాట్లాడుతూ.. ఈ రిజర్వాయర్ పొడవు, లోటు, ఎన్ని టీఎంసీల నీరు నిల్వ చేస్తారని ట్రైనింగ్ కలెక్టర్స్ కు వివరించారు. అందులో భాగంగా ఈ రిజర్వాయర్ నుంచి నీరు ఎక్కడి నుంచి వస్తున్నాయి, ఎక్కడడెక్కడికి వెళ్తున్నాయని ట్రైనింగ్ కలెక్టర్స్ తెలుసుకున్నారు. సోమవారం కూడా ఈ రిజర్వాయర్స్‌ని పరిశీలిస్తామని ట్రైనీ కలెక్టర్స్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బెలుగుప్ప తహశీల్దారు ఓబులేసు, ఆర్ఐ నగేష్‌బాబు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ తెలుగు సాహిత్య, సాంస్కృతిక అకాడమీ జాతీయ అధ్యక్షులుగా గుత్తా హరి సర్వోతమనాయుడు

## - అంతర్జాతీయ చైర్మన్ డా.కత్తిమండ ప్రతాప్ ఉత్తర్వులు


గుత్తా హరి సర్వోతమనాయుడు

అనంతపురం, జులై 16 ప్రభాతవార్త బ్యూరో

.ప్రపంచ తెలుగు సాహిత్య, సాంస్కృతిక అకాడమీ జాతీయ అధ్యక్షులుగా ప్రముఖ కవి, రచయిత, సామాజిక కార్యకర్త గుత్తా హరిసర్వోత్తమనాయుడు ఎంపికయ్యారు. ఈ మేరకు అకాడమీ అంతర్జాతీయ చైర్మన్, శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ డాక్టర్ కత్తిమండల ప్రతాప్ ఉత్తర్వులు జారీ చేశారు. అకాడమీ విస్తృత సమావేశంలో సభ్యులందరూ ఏక గ్రీవంగా నిర్ణయించారని తెలిపారు ఈ నియామకం తక్షణమే అల్లోకి వస్తుందన్నారు.

# 19న ఛలో విజయవాడ జయప్రదం చేయండి

అనంతపురం న్యూటౌన్, జులై 16 ప్రభాతవార్త

అనంతపురం నగరంలో గనేనాయక్ భవనంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ముఖ్య నాయకులు సమావేశం జరిగింది. ఈ సందర్భంగాఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఓతూరు పరమేష్ మాట్లాడుతూ.. విద్యా సంవత్స రం ప్రారంభమై దాదాపుగా రెండు నెలలు పూర్తి కావస్తున్న ఇంటర్మీడియెట్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు ఇవ్వలేకపోవడం పూర్తి దౌర్భాగ్యం అయినటువంటి పరిస్థితుల్లో రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం పరిపాలన కొనసాగిస్తుంది. ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం విద్యను ప్రతిష్ట చేస్తాం సమూలమైన మార్పులు తెస్తామని చెప్పున్న జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బిసి, ఎస్టీ, ఎస్సీ వెనుకబడిన విద్యార్థులను చదువుకు దూరం చేయాలని ఉద్దేశంతో ఇప్పటిదాకా రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్మీడియెట్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు ఇవ్వకపోగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు ఇవ్వలేం అని పత్రికా ప్రకటన చేయడం చాలా సిగ్గు చేటు రాష్ట్ర ప్రభుత్వం పాఠ్యపుస్తకాలు ఇవ్వాలని అధికారులను ప్రభుత్వం యంత్రాంగాన్ని అడిగితే ఏ మాత్రం స్పందించలేదన్నారు.

# గంగమ్మతల్లి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి - మాజీ మంత్రి పల్లె

ఓబుళదేవరచెరువు, జూలై 16, ప్రభాతవార్త : నియోజకవర్గ ప్రజలందరూ గ్రామ దేవత గంగమ్మతల్లి ఆశీస్సులతో సుభిక్షంగా ఉండాలని వేడుకున్నట్లు మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి తెలియచేశారు. మండలంలోని ఇనగళూరు పంచాయితీ రామిరెడ్డిపల్లిలో ఆదివారం జరిగిన గ్రామ దేవత గంగమ్మతల్లి దిష్టిబొట్టు కార్యక్రమంలో పాల్గొన్నారు. దిష్టి బొట్టు కార్యక్రమానికి విచ్చేసిన మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డికి గ్రామస్తులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. ఇందులో భాగంగా గంగమ్మతల్లిని ప్రతిష్టించి 45 రోజుల పూర్తిచేసిన సందర్భంగా గ్రామస్తుల ఆధ్వర్యంలో నిర్వహించిన దిష్టిబొట్టు విశేష పూజల్లో పాల్గొన్నారు. అనంతరం పల్లె మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలంతా గ్రామదేవత గంగమ్మతల్లి ఆశీస్సు లతో ప్రజలంతా అష్టైశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని, ఈ ప్రాంతమంతా సంవృద్ధిగా వర్షాలు కురిసి సిరి ధాన్యాలు పండాలని ముక్కుకున్నానన్నారు. ప్రధానంగా రాష్ట్ర అభివృద్ధికి సైంధవుడిలా అడ్డుప డుతున్న జగన్ పీడ తొలగిపోయి చల్లని చంద్రడి పాలన రావాలని గంగమ్మతల్లికి సాష్టంగ వందనం సమర్పించానన్నారు. అనంతరం గ్రామంలో ఇంటింటికి ప్రజల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. పల్లె వెంట కన్వీనర్ జయచంద్ర, బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి జెరిపిటి అంజినప్ప, ఐటిడిపి మండల కన్వీనర్ కుమార్ రాయల్ గిరినాథ్‌రెడ్డి, నారపరెడ్డి, రమణ, మల్లీశ్వరి, డ్రిప్పు నాగరాజు, సోము తదితరులు ఉన్నారు.

# రెడ్ల ఐక్యచైతన్యసభకు తరలిరండి

యాడికి, జూలై 16 ప్రభాతవార్త

రెడ్ల ఐక్యచైతన్యసభకు తరలిరావాలని మండల రెడ్డి సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు బొర్ర మహానందరెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రం లోని ఓ ప్రైవేటు కార్యాలయంలో ఆదివారం ఆయన ప్రకటన విడుదల చేశారు. వచ్చే నెల 6వతేదీన విజయవాడలోని కొండవీటి భవనంలో రెడ్ల ఐక్య చైతన్య సభ నిర్వహించనున్నట్లు ఈ సభకు మండల వాప్తంగా రెడ్ల సంఘం సోదరులు తరలిరావాలని కోరారు. ఈ సభలో ప్రజాస్వామ్య, రాజకీయ, సామాజిక తదితర వాటితో పాటు వివిధ సమస్యల గురించి చర్చించనున్నట్లు ఆయన తెలిపారు.